నవభూమి
జిల్లా అనుబంధం
25 అక్టోబర్,2024 శుక్రవారం | పేజీలు:3
www.epaper.navabhoomi.in

### జగన్నాధపురంలో
# చిరుత సంచారం



జగన్నాధపురం పరిసర ప్రాంతాల్లోని గ్రామాల్లో భయాందోళనలో ప్రజలు.ప్రజలు అధైర్య పడవద్దు ప్రజల కు ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకుంటామని ఏలూరు రేంజర్ కుమార్. తెలిపారు.జిల్లాలోని ఎం నాగులపల్లి, భీమడోలు, పూలసానిపల్లి పరిసర ప్రాంతాల్లో నిన్నటి వరకు అలజడి రేపిన చిరుత గత రాత్రి 7:30 గంటల ప్రాంతంలో దెందులూరు నియోజకవర్గం, పెదవేగి మండలం, జగన్నాధపురం గ్రామానికి సమీపంలోని పంట పొలాల్లో దారి పక్కన నిద్రిస్తూ జగన్నాధపురం గ్రామానికి చెందిన కోళ్ల ఫారం యజమాని బాబి కోళ్ల ఫారంలోని కోళ్లన్నిటిని సర్దుకుని ఇంటికి వెళుతున్న తరుణంలో దారి పక్కనే నిద్రిస్తూ కనిపించడంతో ఆందోళన చెంది ప్రాణ భయంతో గ్రామస్తులకు తెలిపారు. ఈ విషయాన్ని పెదవేగి మండలం పోలీసులకు, ఏలూరు రేంజర్ కుమారులకు తెలియపరచగా హుటాహుటిన బయలుదేరి చిరుత కనిపించిన స్థలానికి చేరుకొని చిరుతకు చెందిన పాదముద్రలను గుర్తించి చిరుతగా నిర్ధారించారు. కాగా ప్రజల్లో గత ఐదు రోజులుగా ఎం నాగులపల్లి, ఆంజనేయ నగర్, పోలసానిపల్లి పరిసర ప్రాంతాల్లో సంచరిస్తున్న చిరుత కాదనే సందిగ్ధంలో ప్రజలు కొట్టుమిట్టాడుతున్నారు. ఈ సందర్భంగా ఏలూరు అటవీ శాఖ రేంజర్ కుమార్, ఏలూరు సబ్ డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ శ్రీదేవి, జంగారెడ్డిగూడెం సబ్ డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ వెంకట సుబ్బయ్యలు మాట్లాడుతూ ప్రజలు అధైర్యపడవద్దని ట్రాప్ కెమెరాలు, సీసీ కెమెరాల సహాయంతో చిరుతను గుర్తించి సాధ్యమైనంత త్వరలో పట్టుకొని ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అరణ్యాలలో వదిలి ప్రజలను రక్షిస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే పులి సంచరించిన ప్రాంతాల్లో 15 ట్రాప్ కెమెరాలతో పాటు సోలార్ సిస్టంతో పనిచేసే పలు సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ కేటగిరిలకు చెందిన బీట్ ఆఫీసర్లు, ప్రమాదకరమైన వన్యప్రాణులను ప్రాణాలతో బంధించే నిష్ణాతులైన పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 7లక్షలతో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

**మాడుగుల అక్టోబర్ నవభూమి** సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన సర్పంచ్ ఎడ్ల కళావతి మాడుగుల : మాడుగుల లో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనుల ను సర్పంచ్ ఎడ్ల కళావతి గురువారం ప్రారంభించారు. గ్రామం లోని పెద కోమటి వీధి లో ఈ సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 7 లక్షల రూపాయలతో ఈ రోడ్డు నిర్మాణ పనుల కు శ్రీకారం చుట్టామని తెలిపారు. గ్రామం లోని అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడమే తమ లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎగ్గిక్యూటిక్ ఆఫీసర్ కె.మూర్తి బాబు , మాజీ ఉప సర్పంచ్ శ్రీనాధు శ్రీనివాస రావు , గ్రామ నాయకులు బొమ్మిశెట్టి శ్రీనివాస రావు , గ్రామ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



### టిడిపి కూటమి ప్రభుత్వం హామీలన్నీ
# అమలు పరచాల్సిందే

- మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం ఎక్కడ?
- దెందులూరు నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జ్ ఆలపాటి నరసింహామూర్తి



**దెందులూరు అక్టోబర్ 24 నవభూమి** తెలుగుదేశం పార్టీ కూటమి పార్టీలు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాల్సిందేనని మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అన్న హామీ ఎక్కడో అమలు చేశారో చెప్పాలని కాంగ్రెస్ పార్టీ దెందులూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్(కన్వీనర్ )ఆలపాటి నరసింహా మూర్తి ఎద్దేవా చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి. ఏలూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజనాల రామ్మోహనరావు ఆదేశాలతో మహిళా మణులకు ప్రభుత్వం ఆర్టీసీ ఉచిత ప్రయాణంపై మండూరు. వేగివాడ తదితర గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ దెందులూరు నియోజకవర్గ యువజన విభాగం యువత అధ్యక్షులు ఆలపాటి చౌదరి లతో కలిసి మహిళలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి టిడిపి కూటమి ప్రభుత్వం వెంటనే మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని హామీని అమలు చేయాలంటూ నిరసన కార్యక్రమాన్ని దెందులూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కన్వీనర్ ఆలపాటి నరసింహమూర్తి డిమాండ్ చేస్తూ నిరసన కొనసాగించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# పారిశుద్ధ్య కార్మికులకు ఇవ్వవలసిన ఆరు నెలల జీతాలు వెంటనే ఇవ్వాలి



**దెందులూరు అక్టోబర్ 24 నవభూమి:** పారిశుద్ధ్య కార్మికుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చడంతో పాటు గత ఆరు నెలలుగా జీతాలు ఇవ్వకపోవడం వల్ల తమ కుటుంబాలతో పస్తులుంటూ ఇబ్బందులు పడుతున్నామని వెంటనే తమకు ఇవ్వవలసిన ఆరు నెలల జీతాలు ఇవ్వాలని పారిశుద్ధ్య కార్మికుల సంఘం దెందులూరు మండలం నాయకులు పి అనిల్ కుమార్ డిమాండ్ చేశారు. గురువారం దెందులూరు ప్రభుత్వ ఆసుపత్రిలో పారిశుద్ధ్య విధులు నిర్వహిస్తునే ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులు ఏఐటియుసి కార్మిక సంఘం నాయకులు కృష్ణమాచార్యులు దత్తు ఆదేశాలతో పారి శుద్ధి కార్మికులు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. దెందులూరు ప్రభుత్వ ఆసుపత్రి ముందు తమ పాత బకాయి జీతాలను వెంటనే చెల్లించాలని పిఎఫ్ విడుదల చేయాలంటూ శాంతిహితంగా ఆస్పత్రి ముందు బేటాయించి నిరసన కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు ఏ చెంచయ్య. హిమబిందు. రజిత పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు

# గొర్రెల, మేకలకు నివారణకు ప్రభుత్వ కృషి: ఎంపీటీసీ రాము



**ఉప్పలగుప్తం (నవభూమి)** ఉప్పలగుప్తం పెదగాడ వెల్లి మేకలు గొర్రెల నట్టాల నివారణ కార్యక్రమానికి ముఖ్య అతిధి ఎంపీటీసీ నిమ్మకాయల రాము ప్రారంభించారు ఎంపీటీసీ రాము మాట్లాడుతూ కుటమి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం నిరోషా, బీమనపల్లి వైద్యులు కె.వి.రామారావు, జూనియర్ లేటనర్ ఆఫీసర్ పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు గుర్రాల నాగు, కోటిపల్లి రాంబాబు, చినగాడవల్లి గ్రామకమిటీ అధ్యక్షుడు యర్ర కృష్ణ, గుర్రాల దుర్గాప్రసాద్, గొర్రెల లబ్ధిదారులు గండు మేలు మందాలు, గాలి వీరన్న, గాలి వెంకన్న పాల్గొని 130 గొర్రెలకు మేకలు లకు నివారణ మందులు పంపిణీ చేశారు

# వరద బాధితుల సహాయార్థం విరాళం అందజేత

**బాపట్ల–నవభూమి:** పట్టణంలోని నరాలశెట్టివారి పాలెంలో వేంచేసి ఉన్న అష్టలక్ష్మి దేవాలయం తరుపున సీఎం సహాయ నిధికి దేవాలయం ప్రెసిడెంట్ నరాలశెట్టి ప్రకాష్ రూ.40 వేల రూపాయల చెక్కును శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు కి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు దేవాలయం కమిటీ సభ్యులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## దెందులూరు బిఆర్ అండ్ డి స్కూల్ ఆఫ్ నర్సింగ్‌లో

# ప్రపంచ పోలియో దినోత్సవం




**దెందులూరు–నవభూమి:** పోలీయో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని దెందులూరు బి ఆర్ అండ్ డి స్కూల్ ఆఫ్ నర్సింగ్ కాలేజీ కరస్పాండెంట్ సుగిశెట్టి నూకరాజు అన్నారు.గురువారం దెందులూరు విజయ నగేష్ కాలేజీ లో ఈ కార్యక్రమంలో విద్యార్థులు గ్రామంలోని, మారుమూల ప్రాంతాలకు ర్యాలీగా వెళ్లి గ్రామస్తులకు లిపోలియో చుక్కలలి పై అవగాహన కల్పించారు. కృష్ణుడి దేవాలయం వద్ద విద్యార్థులు మానవహారంగా నిలబడి పోలియో చుక్కల పై అవగాహన కల్పిస్తానని పోలియో చుక్కలు వేయించడం వలన కలిగే లాభాలను ప్రజలకు తెలియజేస్తానని ప్రతిజ్ఞ చేసారు. ఈ కార్యక్రమంలో లిరెండవ సంవత్సరం చదువుతున్న సిరి పోలియో దినోత్సవంలి గురించి విద్యార్థులకు తెలియజేశారు . ప్రపంచ పోలియో దినోత్సవం ప్రతి సంవత్సరం అక్టోబర్ 24న జరుపుకుంటాం .ప్రపంచ పోలియో దినోత్సవం పోలియో వ్యాక్సిన్ ని అభివృద్ధి చేసిన మొదటి నాయకత్వం వహించిన లిజోనస్ సాల్కలి పుట్టినరోజు సందర్భంగా రోటరీ ఇంటర్నేషనల్ ద్వారా స్థాపించబడింది ప్రపంచ పోలియో దినోత్సవం రోజున రోటరీ ఇంటర్నేషనల్ మరియు ప్రపంచ ఆరోగ్య సంస్థలు పోలియో గురించి అవగాహన కల్పించడానికి అనేక కార్యక్రమాలు నిర్వహించారు. లినోటి పోలియో వ్యాక్సిన్‌లి వినియోగం 1988లో గ్లోబల్ పోలియో ఎరాడికేషన్ ఇన్సేటివ్ స్థాపనకు దారితీసింది .అప్పటినుండి ప్రపంచవ్యాప్తంగా పోలియోను 99% శాతం తగ్గించింది .పోలియో టీకాలు ప్రపంచవ్యాప్తంగా ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయసు ఉన్న పిల్లలకు సిఫార్సు చేయబడినది. పిల్లలకు ఉజ్వలమైన ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం పోలియో వ్యాధిని నిర్మూలించడానికి పోలియో వ్యాక్సిన్ ఐదు సంవత్సరముల కంటే తక్కువ ఉన్న పిల్లలకు పోలియో చుక్కలు వేస్తారు .లిఈ సంవత్సరం నేపథ్యంలి ఏంటంటే లిప్రతిబింబించే అవకాశం మరియు ప్రతి చివరి బిడ్డను చేరుకోవడానికి ఒక గుర్తులి .అనే విద్యార్థులకు తెలియజేసింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పోలియో చుక్కల పై అవగాహనకి స్లోగన్స్ చెప్పుకుంటూ ర్యాలీగా గ్రామంలో తిరిగారు .ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి

# విజయానికి కృషి చేయాలి

◆ కూటమి విస్తృత స్థాయి సమావేశంలో ఎమ్మెల్యే సత్యానంద్ రావు

**కొత్తపేట,నవభూమి:** తెలుగుదేశం జనసేన, భాజపా కూటమి ఉభయ గోదావరి జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థిగా వస్తున్న పేరాబత్తుల రాజశేఖర్ విజయం కోసం కూటమి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కొత్తపేట ఎమ్మెల్యే సత్యానందరావు పిలుపునిచ్చారు.గురువారం కొత్తపేటలోని బండారు బులిసత్యం చంద్రావతి కాపు కళ్యాణ మండపంలో జరిగిన తెలుగుదేశం, జనసేన,భాజపా పార్టీల కూటమి విస్తృత స్థాయి సమావేశంలో సత్యానందరావు ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి అధికారంలోకి రాక మునుపు జరిగిన పట్టభద్రుల ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు ఘన విజయాన్ని సాధించారని గుర్తు చేశారు. కూటమి నాయకులు, కార్యకర్తలు అదే స్ఫూర్తితో పనిచేసి తెలుగుదేశం జనసేన,భాజపా కూటమి అభ్యర్థిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో ముందుకు వస్తున్న పేరాబత్తుల రాజశేఖర్ విజయం కోసం కృషి చేయాలన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం అసెంబ్లీ ఎన్నికల్లో అండగా నిలిచిన వారిలో పట్టభద్రులు ఉన్నారని, మరలా తమ కోసం ప్రత్యేకంగా వచ్చిన ఈ పట్టభద్రుల ఎన్నికలలో ఉభయ గోదావరి జిల్లా అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కు మద్దతు ఇవ్వాలని సత్యానందరావు కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి,ఉభయ గోదావరి జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్,నియోజకవర్గం పరిశీలకులు వాసిరెడ్డి రాంబాబు ,రెడ్డి అనంతకుమారి,జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్, బూసి జయలక్ష్మి భాస్కరరావు,కంఠంశెట్టి శ్రీనివాస్,అయినవిల్లి సత్తిబాబు, పాలూరి సత్యానందం,ముత్యాల బాబ్జి,గుత్తుల పట్టాభి రామయ్య, మెర్ల గోపాల స్వామి, కంఠంశెట్టి చంటి, తోట స్వామి, సూరపారెడ్డి సత్య, కూటమి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు






## ఏసుక్రీస్తు ప్రార్ధన మందిరం ఆధ్వర్యంలో ఉపవాస పండుగలు



**దెందులూరు అక్టోబర్ 24 నవభూమి** దయాగుణం. సేవాగుణం .తోటి వారికి సహాయం చేయడంలోనే క్రైస్తవ్యమని అప్పారావు పాలెం ఏసు క్రీస్తు ప్రార్ధన మందిరం దైవజనులు పాస్టర్.ఎలీషా అన్నారు. అప్పారావు గ్రామంలో ఏసుక్రీస్తు ప్రార్ధనా మందిరం ఆధ్వర్యంలో ఏడు రోజులపాటు ఉపవాస ప్రార్ధన పండుగలు కార్యక్రమంలో కార్యక్రమంలో గుంటూరు వర్తమానికులు పాస్టర్ మాథ్యుసా. ఏలూరు పాస్టర్ జాన్ వెస్లీ. హెూసన్నా పెంతెకోస్తు ఫెయిత్ మినిస్ట్రీస్ పాస్టర్ జెబరాజ్. రాజమండ్రి పాస్టర్ ప్రేమ్ రాజ్. అమరావతి పాస్టర్ జాన్ లు ఉపవాస ప్రార్ధన పండుగలో పాల్గొని సంఘం కోసం. క్రైస్తవుల కోసం ప్రకృతి విపత్తులు రాకుండా అందరూ మంచి మార్గంలో ప్రయాణించాలని.ఆధ్యాత్మిక చింతనా తో జీవనం సాగించాలని ప్రత్యేక ప్రార్ధనలు గేయాలను నిర్వహించారు. క్రైస్తవులు పాస్టర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## సమయపాలన పాటించని మండల విద్యాధికారులు

**పెద్దపంజాణి నవభూమి అక్టోబర్ 25** పెద్దపంజాణి మండల విద్యాశాఖ అధికారులు 2 సమయపాలన పాటించని పెద్దపంజాణి మండల విద్యాశాఖ అధికారులు పాఠశాల ఉన్న సమయంలో తన కార్యాలయము లేదా మండల పరిధిలోని ఏదేని ఒక ప్రభుత్వ పాఠశాలలో ఆయన హాజరైనట్లు బయోమెట్రిక్ వేయాలి. అదేవిధంగా మండల విద్యాధికారులు ఏదేని ఒక పాఠశాలకు వారానికి రెండుసార్లు అయినా పాఠశాలలో ఉదయం నిర్వహించే ప్రార్ధన గీతం ముందే హాజరు కావాలి. కానీ అందుకు విరుద్ధంగా సమయపాలన పాటించకుండా ఆయన పాఠశాలకు హాజరైనట్లు ఉదయం 10 గంటలకి పుంగనూరులోని తన ఇంటిలోని బయోమెట్రిక్ వేసి తనకి ఇష్టం వచ్చిన సమయానికి మండలానికి బయలుదేరి రావడం జరుగుతోంది అని తెలిసింది. అలాగే సాయంత్రం కూడా... మండల విద్యాశాఖ కార్యాలయంలో కూడా మండల విద్యాధికారి 1 ఉన్న ఆయన అధికారాలు కూడా ఈయనే అజమాయిషి చలాయిస్తూ ఉపాధ్యాయులపై మరియు కార్యాలయ సిబ్బందితో కూడా దురుసుగా ప్రవర్తిస్తున్నట్లు తెలుస్తోంది

## సుమ్మేటివ్ -1 పరీక్షలను పరిశీలించిన జిల్లా కామన్ పరీక్షల కార్యదర్శి శ్రీను, సెక్టోరల్ ఆఫీసర్ రామచంద్రయ్య

**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 24:**–మిర్యాలగూడ మండలం ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో జరుగుతున్న సమ్మేటివ్ 1 పరీక్షలను గురువారం జిల్లా కామన్ పరీక్షల విభాగం సెక్రటరీ కొమ్ము శ్రీను, సెక్టోరల్ ఆఫీసర్ రామచంద్రయ్య పరిశీలించారు. మండలంలోని కేజీబీవీ పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యాద్గారుపల్లి, పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల షాబునగర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బకాల్వాడ, చైతన్య టెక్నో స్కూల్, ఎస్వీ మోడల్ స్కూల్, ఎస్పిఆర్ స్కూళ్లను లను సందర్శించిపరిశీలించారు. పరీక్షల నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి లావూరి బాలు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు



### దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని

# ఆగడాలు సహించం

◆ ప్రజాసమస్యల పరిష్కారం కోసం ప్రతిపక్షపాత్ర వైసిపి పోషిస్తుంది



**దెందులూరు అక్టోబర్ 24 నవభూమి** అబద్ధపు హామీలు చెప్పి అధికారంలోకి వచ్చిన టిడిపి జనసేన భాజపా కూటమి మాట నిలబెట్టుకోవాలని దెందులూరు నియోజకవర్గం లో ప్రస్తుత ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆగడాలు కొనసాగనివ్వమని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి మాత్రమే మాట మీద నిలబడే మనిషిని కొల్లేరు సంఘం నాయకులు. ప్రముఖులు మోరు రామరాజు అన్నారు. గురువారం మోరు రామరాజు నివాసంలో వైఎస్ఆర్సిపి నేత మోరు విజయ్. వైఎస్ఆర్సిపి నాయకులు మరియు కొల్లేరు సంఘం ముఖ్య నేత మోరు రామరాజు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొల్లేరు సంఘం ముఖ్య నేత మోరు రామరాజు మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలపై తెలుగుదేశం పార్టీ. కూటమి నాయకులు. దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సైతం ఎన్ని అక్రమ కేసులు పెట్టిన బెదిరింపులు చేసిన ఈ మోరు రామరాజు అదిరిపోయే బెదిరిపోయే ప్రసక్తే లేదని అన్నారు. ఎన్ని అక్రమ కేసులు పెట్టిన మాట తప్పని మడమతెప్పని వైఎస్ జగన్మోహన్ రెడ్డికి మద్దతుగా ఉంటానని దెందులూరు మాజీ ఎమ్మెల్యే మృదు స్వభావి చదువుకున్న విద్యావంతుడు కొటారు అబ్బయ్య చౌదరికి మద్దతుగా తాము ఎప్పుడు అండగా ఉంటామని అన్నారు. కొంతమంది కావాలనే మాజీ ఎమ్మెల్యే కొటారు అబ్బయ్య చౌదరి పార్టీ మారుతున్నారంటూ ప్రచారం చేసుకుంటున్నారని అందులో ఎంత మాత్రమూ నిజం లేదని రామరాజు అన్నారు. తనలాంటి తప్పు చేయని నీతి నిజాయితీ కలిగిన కొల్లేరు సంఘం బలమైన నేతను బీసీ వర్గానికి చెందిన తనను కొంతమంది అనగదొక్కాలని చూస్తే మరింతగా పైపైకి లేస్తామని తాము బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సంక్షేమం కోసం పనిచేస్తున్నామని తనపై ఎన్ని అక్రమ కేసులు పెట్టిన తాము అదిరిపోమని బెదిరిపోమని మరోసారి తెలిపారు. చాలామంది వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ముక్కోపని ఎవరితో మాట్లాడరని కొంతమంది అసత్య ప్రచారం చేశారని కానీ ప్రతి ఒక్కరితో ఎంతో ప్రేమగా ఆప్యాయతగా అనురాగాలతో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాట్లాడతారని అందుకు నిదర్శనమే తాను తన కుమారుడు వెళితే గంట పాటు తామతో గడిపి దెందులూరు నియోజకవర్గం స్థితిగతులను అడిగి తెలుసుకున్నారని మోరు రామరాజు మీడియాకు తెలిపారు. ఇప్పటికైనా ప్రజలు మీపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఇచ్చిన ప్రతి హామీలు నెరవేర్చి ప్రజలం మనల్ని పొందాలని లేకపోతే ప్రజలు తప్పనిసరిగా బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు

### గుడివాడ పట్టణ పుర విధుల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన

# పురపాలక సంఘ కమిషనర్ బి.శ్రీనివాస్



**గుడివేాడ టౌన్,అక్టోబర్ 24::** గుడివాడ పురపాలక సంఘ ప్రజారోగ్య శాఖలో గురువారం మున్సిపల్ కమీషనర్ శ్రీ.బి.శ్రీనివాసరావు,అసిస్టెంట్ కమీషనర్ శ్రీ పి శ్రీనివాసరావు తనిఖీ చేశారు. ఏలూరు రోడ్డు కోతిబొమ్మ సెంటర్ బంటుమిల్లి రోడ్డు నాగవరప్పాడు బైపాస్ రోడ్ ఆర్టీసీ బస్టాండ్ రోడ్ సత్యనారాయణపురం దేవరపేట ఎజికె స్కూల్ రోడ్డు రాజేంద్రనగర్ పేట గుడ్ మెన్ పేట మొదలగు ఏరియాలలో శానిటేషన్ వెహికల్స్ తో చెత్తాచెదారమును తొలగించి సున్నము మరియు బ్లీచింగ్ పౌడర్ చల్లించుట జరిగినది. ఈరోజు మధ్యాహ్నం 22వ వార్డు,31% డ%32వ వార్డు, 33 %డ% 34వ వార్డు సచివాలయాలను ఇన్స్ పెక్ట్ చేయడం జరిగినది. పట్టణంలో అన్ని ప్రధాన రహదారులలో ఉదయం 5:30 నుండి ఉదయం 6 గంటల 30 నిమిషాల వరకు బ్రషింగ్ ఏర్పాటు చేయుట జరుగుతున్నది. ప్రతిరోజు సాయంత్రం 3 వార్డులలో ఫాగింగ్ ఏర్పాటు చేయుట జరుగుతున్నది. ఇందుమూలముగా పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేయునది ఏమనగా మీరు చెత్త చెదారమును పొడి,తడిగా విభజించి పురపాలక వాహనములకు అందించవలసినదిగా కోరడమైనది.

# పంటల బీమా నమోదు ప్రక్రియ వేగంగా చేపట్టాలి

**బాపట్ల–నవభూమి:** పంటల బీమా పథకానికి రైతులపేర్ల నమోదు ప్రక్రియ వేగంగా చేపట్టాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు.పంటల బీమా పథకం అమలు తీరుపై వ్యవసాయ శాఖ ప్రత్యేక కమిషనర్ బి.రాజశేఖర్ అన్ని జిల్లాల కలెక్టర్లు వ్యవసాయ శాఖ జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులతో గురువారం రాష్ట్ర రాజధాని నుంచి వీక్షణ సమావేశం నిర్వహించారు.వీక్షణ సమావేశానికి జిల్లా తరుపున స్థానిక కలెక్టరేట్ నుంచి జిల్లా సంయుక్త కలెక్టర్,వ్యవసాయ శాఖ అధికారులు,హాజరయ్యారు. అనంతరం వ్యవసాయ శాఖ అధికారులతో జిల్లా సంయుక్త కలెక్టర్ కలెక్టరేట్లోనే సమావేశమయ్యారు.పంటల బీమా పథకానికి రైతులే ప్రీమియం చెల్లించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ తెలిపారు. ఈ విషయంపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు.డిసెంబర్ 15వ తేదీ నాటికి పంటల బీమా నమోదు ప్రక్రియ ముగించాలన్నారు. సి.ఎస్.సి సెంటరు లేదా సచివాలయాలకు వచ్చి రైతులు తమ ప్రీమియాన్ని చెల్లించవచ్చన్నారు. సిసిఆర్సి కార్డుదారులకు లబ్ధి చేకూర్చడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.రైతులకు అవగాహన కల్పించడంలో నిర్లిప్తత ఉండరాదన్నారు.ప్రచార కార్యక్రమాలు,అవగాహన కార్యక్రమాలలో టాటా సంస్థ సహకారం ఉంటుందన్నారు.పంటల బీమా పథకానికి రైతులు స్వచ్ఛందంగా వచ్చి ప్రీమియం నగదు చెల్లించవచ్చన్నారు. మండలం,గ్రామస్థాయిలో వారానికి ఒకసారి సమావేశాలు నిర్వహించాలని పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో జిల్లా నుంచి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామకృష్ణ,ఉద్యానవనశాఖ ఏడి జె.జన్నెమ్మ, సిపిఓ శ్రీనివాసరావు,వ్యవసాయ, ఉద్యానవనశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయండి

**పెద్దపంజాణి–నవభూమి అక్టోబర్ 24** పెద్దపంజాణి మండల కేంద్ర పరిధిలోని ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయండి, ప్రభుత్వపాఠశాలల్లో హాజరుగా పెంచండి అంటూ ప్రభుత్వం సూచనలు చేసిన మండలంలోని విద్యాశాఖ అధికారుల తీరు పలు విమర్శలకు దారితీస్తోంది.ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే చదువుకొనుటకు అన్ని వసతులు ఉన్నా పాఠశాలల్లో విద్యార్థుల శాతం ఆశించి ఆశాజనకంగా లేదని పలు పాఠశాలలు మూసివేత దిశగా కొనసాగుతున్నాయనేది యదార్థం. ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడికి పోదాం,విద్యాప్రవేశం వంటి కార్యక్రమాలను మండల స్థాయిలో తూతూ మంత్రంగా నిర్వహించి కేవలం ఫోటోలకు మాత్రమే ఫోజులు ఇస్తున్నారు కానీ ఆశించిన స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలో డ్రాపోర్ట్స్ నియంత్రణ విద్యార్థులను చేర్పించుట జరగలేదని బాహాటంగా విమర్శలు వస్తున్నాయి.మండలంలో కూరగాయల కొత్తపల్లి,నగిరెపల్లి,చీకలదిన్నెపల్లి, చెన్నారెడ్డిపల్లి, వలసపల్లి,చిన్న వెలగటూరుకంగాణం బండ గ్రామాలలోని పాఠశాలలు పిల్లలు హాజరు సరిగా లేక మూసివేత దిశగా ఉన్నాయని మండలంలో తీవ్రంగా చర్చించుకుంటున్నారు.విద్యాశాఖపై ప్రజా ప్రతినిధులు మండిపడినా పెద్దపంజాణి మండల విద్యాశాఖ అధికారులలో మార్పు లేదనే విషయం స్పష్టంగా తెలుస్తోంది.విద్యార్థుల హాజరు సరిగా లేని గ్రామాలలో ప్రభుత్వ బడులలో విద్యార్థులను చేర్పించాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించలేకపోవడం,ప్రభుత్వ బడుల్లో విద్యార్థులను చేర్పించేందుకు ప్రభుత్వం అనేక పథకాలు చేపట్టినా మండల స్థాయిలో జిల్లా మండల విద్యాశాఖ అధికారులు కేవలం ఫోటోలకు మాత్రమే పరిమితమై ప్రభుత్వ లక్ష్యాన్ని నీరుగార్చి,ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించుట పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం కూడా కారణమని కూడా పాఠశాల పరిధిలోని గ్రామస్థులు విమర్శిస్తున్నారు.ఉచిత నేత్ర శిబిరానికి విశేష స్పందన.పెద్దపంజాణి:మండలంలోని రాయలపేట ప్రభుత్వ జడ్పీహెచ్ పాఠశాల బుధవారం నిర్వహించిన ఉచిత నేత్ర శిబిరానికి సమీప గ్రామ ప్రజల నుంచి విశేష స్పందన వచ్చినట్లు తిరుమల డైరీ రీజినల్ మేనేజర్ ప్రభాకర్ రెడ్డి అన్నారు. కుప్పం పిఈఎస్ వైద్యులు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో విద్యార్థులు 88 మంది 216 మంది రైతులులకు కుంటి చికిత్స తో పాటు,వివిధ రకాల చికిత్స తీసుకున్నారు.కంటి ఆపరేషన్లు కు 10 మందిని రేపర్ చేసినట్లు వైద్యాధికారులు తెలిపారు.సాధారణ అనారోగ్యాలు ఉన్న వారికి అక్కడే ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ కెవి రాజమ్మ, వైద్యాధికారులు సూర్యవంశి,రూపాంజలి,జెస్సికా, చంద్రశేఖర్, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు రత్నమ్మ, పాల్గొన్నారు.

## నేటి నుండి ఫిబ్రవరి 28వ తేదీ వరకు పశుగణన

### పశుగణన వాల్ పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

**నెల్లూరు,అక్టోబరు 24,(నవభూమి)::**నెల్లూరు జిల్లాలో అక్టోబర్ 25వ తేదీ నుండి వచ్చే ఏడాది ఫిబ్రవరి 28 వ తేదీ వరకు పశుగణన జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ తెలిపారు. పశుసంవర్ధక శాఖ రూపొందించిన వాల్ పోస్టర్ ను సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ ఆవిష్కరించారు.పశుగణన సిబ్బంది నెల్లూరు జిల్లాలోని ప్రతి గడపకు వచ్చి విషయసేకరణ గావిస్తారనీ,మీ ఇంటికి వచ్చే విషయ సేకరణ దారులకు పశువుల సమగ్ర సమాచారం అందించాలని కోరారు.పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరక్టర్ కే రమేష్ నాయక్ మాట్లాడుతూ పశుగణన భారతదేశం అంతటా ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి జరుగుతుందన్నారు.సాధారణంగా అన్ని సాధుజంతువుల యొక్క వివరాలు అనగా గేదెలు,ఆవులు,గొర్రెలు,మేకలు,పందులు,గుర్రాలు, గాడిదలు,ఒంటెలు, ఏనుగులు, కుక్కలు మరియు కుందేళ్లు,పక్షిజాతులైన కోళ్లు,బాతులు,ఇతర పెంపుడు జంతువుల వివరాలు గణన చేస్తారన్నారు.కాబట్టి మీ ఇంటికి వచ్చే విషయసేకరణదారునికి మీ పశువుల,పెంపుడు జంతువుల సమగ్ర సమాచారం అందించి తద్వారా పశు సంవర్ధకశాఖ పథకాల రూపకల్పనకు సహకరించాలని ఆయన కోరారుఈ కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ అధికారులు టి సోమయ్య, ఎం.నాగమణి,రామచంద్రారెడ్డి,మంజునాథ్ సింగ్ పాల్గొన్నారు.



### మధ్యాహ్న భోజనంలో లేని నాణ్యతా

# పట్టించుకోని విద్యాధికారులు

◆ మండల విద్యాధికారి పనులపై అసంతృప్తిగా ఉన్న ఉపాధ్యాయులు



**పెద్దపంజాణి నవభూమి అక్టోబర్ 25** పెద్దపంజాణి మండలం రాయలపేట ప్రాథమిక పాఠశాల నందు మధ్యాహ్న భోజనం హాజరైన పిల్లలు అందరు తినడం లేదు.అయినా 100శాతం తింటున్నట్లు లెక్కలు చూపుతున్నారు... ప్రధానోపాధ్యాయులపై ఎటువంటి చర్యలు లేవు.చలమంగలం, ఆకులవారిపల్లి,భద్రాచలం,పెద్ద కాప్పల్లె వంటి పాఠశాలల్లో నాడు నేడు పనులు గతంలోనూ మరియు ప్రస్తుతం స్కూల్ మైంటెనన్స్ ఫండ్ (ఏస్ ఎం ఎఫ్) పూర్తిగా దుర్వినియోగం కావడం జరిగింది.ఎటువంటి విచారణ మరియు చర్యలు తీసుకోకపోవడం మరియు సదరు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వత్తిడులకు లొంగి నిబంధనలకు విరుద్ధంగా వేరే పాఠశాలల నుంచి ( ఏస్ ఎం ఎఫ్) ఫండ్ ను అదే పాఠశాలలకు మళ్ళీ ఇప్పించడం జరిగింది.ఏకోపాధ్యయ మరియు ఉపాధ్యాయులు లేని పాఠశాలలకు ఉపాధ్యాయులను సర్దుబాటు చేయడంలో ఎంఈఓ 1 గారు పూర్తిగా విఫలం కావడం జరిగింది.ఉదాహరణకు ఒక ఏకోపాధ్యాయ పాఠశాల ఉపాధ్యాయుడు తమ వ్యక్తిగత సెలవు వినియోగించుకోవాలి అనుకుంటే అదే ఉపాధ్యాయుడు వేరే పాఠశాల ఉపాధ్యాయుడి కాళ్ళ వెళ్ళ బతిమలాడి వేయించుకోవాల్సిన పరిస్థితి నెలకొంది.ఈ విషయం ఎంఈఓ 1 గారిని అడిగితే ఎంఈఓ 2 అడగండి అని లేకుంటే మీరే ఎక్కడినుంచి అయినా ఉపాధ్యాయులను డిపుటేషన్ తెచ్చుకోండి అని నిర్లక్ష్య సమాధానం ఇస్తున్నారు. ఎంఈఓ 2 ను వ్యక్తిగత సెలవుల అడగాల్సిన అవసరం లేకపోయినా ఉపాధ్యాయులు అతనిని అడగకపోతే అలాంటి ఉపాధ్యాయుల పట్ల కక్ష్య పూరితంగా వ్యవహరించడం జరుగుతుంది.పాఠశాలల తనిఖీ పేరుతో పాఠశాలలకు వెళ్లి కేవలం ఎంఈఓ ల అధికారాలు మాత్రం సదరు పాఠశాలల ఉపాధ్యాయులకు తెలియచేసి,తమ అధికారాలను చూపించి భయభ్రాంతులను చేయడం తప్ప నిర్ణయించిన పద్ధతులలో సక్రమంగా తనిఖీ చేయడం లేదు.ప్రాథమిక విద్యలో నాణ్యతను పెంచడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అనేక విద్యా విషయక కార్యక్రమాలను ప్రవేశ పెట్టడం జరిగింది.వాటి మీద ఇద్దరు ఏంఈఓ లకు సమగ్ర అవగాహన లేకుండా....ఉపాధ్యాయులకు ఎటువంటి తర్ఫీదు ఇవ్వకుండా కేవలం ఏంఈఓ లకు తోచిన విషయాలను బలవంతంగా ఉపాధ్యాయులు మరియు విద్యార్థులపై రుద్దడం జరుగుతోంది.దీని వలన విద్యార్థులపై ఎక్కువ ఒత్తిడిని పరోక్షంగా ఉపాధ్యాయులు చూపించడం జరుగుతోంది. ఉదాహరణకు ఒక నెలలో విద్యార్థులకు అన్ని విద్యా సామర్థ్యాలు రావాలి లేకుంటే ఉపాధ్యాయులను షోకాజ్ నోటీసులకు సిఫారసు చేస్తానని హుకుం జారి చేయడం జరుతోంది. ఏ విద్యా వ్యవస్థలోనూ ఒక నెలలో అన్ని సామర్థ్యాలు నేర్పించలేరు అనే వాస్తవిక విషయాలను కూడా బేరీజు వేసుకోలేని స్థితిలో ఏం ఈ ఓ లు ఉండటం గమనార్హం.ఇంకా పాఠశాలల రోజువారీ సందర్శనలు ఏంఈఓ 2 రోజు చేస్తూ ఉన్న కేవలం తమకు భయపడాలి అనే ధోరణి తప్ప అక్షరాస్యత పెంచాలి అనే ముఖ్య లక్ష్యాన్ని పక్కన పెట్టడం జరిగింది.ఏంఈఓ ల యొక్క హాజరు ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు కూడా నమోదు చేసుకుంటున్నారు.వీరి యొక్క పాఠశాలల సందర్శన ప్రతిరోజూ ఉదయం 10:30 ల నుండి మధ్యాహ్నం 3:00 గంటల వరకే ఉంటుంది.కానీ సదరు ఏంఈఓ లు రాత్రి వేళలో కూడా హాజరు నమోదు చేస్తున్నారు.....అది కూడా వారి యొక్క సొంత ఇంటి నుంచి ముఖ ఆధారిత హాజరు నమోదు చేస్తున్నారు.పాఠశాలలో విద్యార్థులను చేర్చుకునే ప్రత్యేక కార్యక్రమాలను ( బడికి పోదాం,విద్యా ప్రవేశం ) విద్యా సంవత్సరం ప్రారంభంలో ప్రభుత్యం వారు కార్యాచరణ రూపొందించిన వాటి గురించిన తర్ఫీదు ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులకు ఇవ్వకుండా తమకు తోచిన విషయాలను చెప్పి కార్యక్రమాల యొక్క అసలు లక్ష్యాలను నిరవేరకుండ చేయడం జరిగింది.పాఠశాలలో నిరంతరం జరిగే ఉడేసి ప్లస్ సాలసిద్ది, దీక్ష,ఉపాధ్యాయ శిక్షణలు వంటి వాటికి సంబంధించిన పూర్తి విషయాలను ఇప్పటి వరకు ప్రధానోపాధ్యాయులు గాని ఉపాధ్యాయులకు గాని సదరు ఏంఈఓ లు తెలియచేయలేదు.పై అంశాల పేరుతో గూగుల్ మీట్ పెట్టిన కేవలం మీరు చేయండి అని వత్తిడి చేయడం తప్ప ఎలా చేయాలి అనే తర్ఫీదు ఇప్పటివరకు ఇవ్వలేదు.గూగుల్ మీట్ పెట్టినప్పుడు ఉపాధ్యాయులను తమ అధికారాలను చెప్పుకోవడానికే ఏర్పాటు చేసుకుంటున్నారు. అంతేకాకుండా గూగుల్ మీట్ లో ఉపాధ్యాయులు అందరు వీడియోలు ఆన్ చేయాలని హుకుమ్ జారి చేయడం కూడా చాలా ఇబ్బందిగా ఉపాధ్యాయులకు ఉంది.వీడియో ఆన్ చేసుకోవడం అనేది వ్యక్తిగత భద్రతకు సంబంధించిన విషయం ముఖ్యంగా మహిళా ఉపాధ్యాయులకు ఈ చర్య చాలా అవమానకరంగా ఉంది.తమ కార్యాలయంలో పనిచేసే సి ఆర్ ఎం టి లను తక్కువ చేసి మాట్లాడటం పరోక్షంగా వర్గబేధం చూపించడం జరుగుతోంది.ఈ విషయాన్ని సదరు కిందిస్థాయి ఉద్యోగులు చెప్పుకుంటే ఇబ్బందులకు గురిచేస్తారని....వాపోయారు.ఇంక ఉపాధ్యాయుల జీతాల సంగతికి వస్తే వారు చేసిందే చట్టం వారు పెట్టిందే జీతం....అన్నట్లు తయారు అయింది ..... ఈ ఎల్ లను నగదు మార్చుకోవడానికి ఉపాధ్యాయులు కార్యాలయం చుట్టూ కాళ్ళు అరిగేలా తిరగాల్సిన పరిస్థితి అంతేకాకుండా ఉపాధ్యాయుల సేవా కార్యక్రమాల పేరుతో కొంత మంది ఉపాధ్యాయులను కార్యాలయంలో ఏర్పాటు చేసుకొని వారి చేత ఈ ఎల్ కోసం దరఖాస్తు చేసుకున్న ఉపాధ్యాయిలనుంచి 200 లేదా 300 వసూలు చేయించడం జరుగుతోంది.వసూలు చేయడానికి ఇది ఒక పరీక్ష సేవ పేరుతో జరుగుతున్న మోసం.సమస్యాత్మకంగా ఉన్న కొన్ని పాఠశాలలను పూర్తిగా విస్మరించింది ఆ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పడిపోవడానికి కారణం అయ్యారు.జంగాలపల్లి నందు ఏకోపాధ్యాయుడు పనిచేసేవాడు.అక్కడ గ్రామస్తులతో ఉపాధ్యాయుడు సఖ్యత లేకపోతే ఆ విషయాన్ని వీరి స్థాయిలో సమస్య లేకుండా చేయాలి అలా కానీ పరిస్థితిలో పై అధికారులకు తెలియచేసి శాశ్వత పరిష్కరాన్ని చూపెట్టి శాశ్వతంగా మంచి ఉపాధ్యాయులను నియమించాలి.కానీ అలా చేయకుండా సమస్యను అలాగే ఉంచి జంగలపల్లి పాఠశాలకు కొన్ని రోజులకు ఒకరిని కొన్ని రోజులకు ఒకరిని ఉపాధ్యాయులను పంపడం వల్ల విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారు.

# నేటి నుంచి పశు గణన ప్రారంభం

**బాపట్ల–నవభూమి :** పశు గణన కార్యక్రమం బాపట్ల జిల్లాలో శుక్రవారం నుంచి ప్రారంభమవుతుందని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జ్కెన్ తెలిపారు.పశు గణనకు సంబంధించిన గోడపత్రాలు,బ్రోచర్లు, స్టిక్కర్లు,సూచన పుస్తకాలను జిల్లా సంయుక్త కలెక్టర్ గురువారం తన చాంబర్లో ఆవిష్కరించారు.భారత దేశమంతా 21వ పశు గణన అక్టోబర్ 25 నుంచి 2025 ఫిబ్రవరి 28 తేదీ వరకు జరుగుతుందని జిల్లా సంయుక్త కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమానికి ప్రజలంతా సహకరించాలన్నారు.జిల్లాలో 4.80 లక్షల కుటుంబాలు ఉన్నట్లు అంచనా వేశామన్నారు.ప్రతి కుటుంబాన్ని సందర్శించి పశు గణన చేపట్టేందుకు అధికారులు సిబ్బంది అన్ని చర్యలు తీసుకోవాలన్నారు.పశు గణనలో భాగంగా గణన ప్రక్రియ పూర్తయినట్లు చిహ్నంగా ప్రతి ఇంటి ముందు తలుపు కుడి ఎగువ మూలలో స్టిక్కర్లు ఉంచుతారని తెలిపారు.ఈ పశు గణన ద్వారా పశువులు,గేదెలు,గొర్రెలు,మేకలు,పందులు,గుర్రాలతో పాటు వివిధ రకాల కోళ్ళు పక్షులతో సహా 16 రకాల పెంపుడు జంతువులపై జాతుల వారీగా సమాచారాన్ని సేకరిస్తారన్నారు.ఈ గణన ప్రక్రియ పశు సంవర్ధక రంగంపై ఆధారపడిన కుటుంబాల జీవనోపాధికి తోడ్పడేలా కార్యక్రమాల రూపకల్పనకు ఉపకరిసస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి.వేణుగోపాల్,జిల్లా నోడల్ అధికారి డాక్టర్ వి. శ్రీనివాసరావు,పశు సంవర్ధకశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## రోడ్లపై గుంతలను పూడ్చిన మాడుగుల ఆటో డ్రైవర్లు



**మాడుగుల అక్టోబర్ నవభూమి** మాడుగుల : మండల కేంద్రం మాడుగుల నుంచి ఘాటి రోడ్ వెళ్ళే రోడ్డు పై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడటం తో తరచూ ఆటోలు , ద్వి చక్ర వాహన దారులు ప్రమాదానికి గురవుతున్నారు.ఈ ప్రమాదాలకు గురవ కుండా ఉండేందుకు మాడుగుల కు చెందిన ఆటో డ్రైవర్లు గుంతలను పూడ్చేందుకు ముందుకు వచ్చారు. మాడుగుల కు చెందిన శ్రీ మోద మాంబా ఆటో యూనియన్ ఆధ్వర్యం లో డ్రైవర్లు గుంతలను పూడ్చారు.సిమెంట్ పిక్కలను కలిపి గుంతలను పూడ్చారు.రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు గుంతలను పూడ్చినట్లు ఆటో డ్రైవర్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల గురించి విద్యార్థులకు అవగాహన పెంపొందించేందుకే వ్యాసరచన పోటీలు

### జిల్లా ఎస్పీ తుషార్ డూడి

**బాపట్ల–నవభూమి:** సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాల గురించి విద్యార్థులకు అవగాహన పెంపొందించేందుకు,పోలీస్ శాఖ పట్ల మంచి దృక్పథం,స్ఫూర్తి కల్పించే సదుద్దేశంతో వ్యాసరచన పోటీలు నిర్వహించామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు.ఎస్పీ ఆదేశలతో అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా గురువారం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని పలు స్కూళ్లు, కళాశాలలోని విద్యార్థులకు ప్రస్తుత సమాజంలో సైబర్ నేరాల నియంత్రణలో యువత పాత్ర అను అంశంపై వ్యాసరచన పోటీలను జిల్లా పోలీస్ అధికారులు నిర్వహించారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు అక్టోబర్ 31వ తేది వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు.అందులో భాగంగా గురువారం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని పలు స్కూల్లు,కళాశాలలోని విద్యార్థిని విద్యార్థులకు సైబర్ నేరాల నివారణలో యువత పాత్ర అను అంశంపై పోలీస్ అధికారులు వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరిగిందన్నారు.ఈ పోటీలలో పాల్గొన్న విద్యార్థులలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని ఎంపిక చేసి బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు.ఇటువంటి కార్యక్రమాల వల్ల విద్యార్థి దశ నుంచే సమాజం,పోలీస్ వ్యవస్థ,చట్టాలు, ప్రస్తుత సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాల గురించి అవగాహన పెరుగుతుందన్నారు.తద్వారా సైబర్ నేరాల బారిన పడకుండా అప్రమత్తంగా వ్యవహరిస్తూ,వాటిని నియంత్రించేందుకు అవకాశం ఉంటుందన్నారు.బాధ్యతమైన పౌరులుగా ఎదిగి భవిష్యత్తులో సమసమాజాన్ని స్థాపిస్తారన్నారు.అంతేకాకుండా సమాజ శ్రేయస్సు,భద్రతల కోసం పోలీసులు అందిస్తున్న సేవలు, దైనందిన విధులు, త్యాగాలు పట్ల అవగాహన కలగడం వలన పోలీసులు పట్ల సమాజం పట్ల ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉంటారని తెలిపారు.



### ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతుల

## సద్వినియోగం చేసుకోవాలి

◆ పిఏసిఎస్ చైర్మన్ అందెల లింగం యాదవ్



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి అక్టోబర్ 24** మండలంలో జూలూరు పిఏసిఎస్ ఆధ్వర్యంలో బుధవారం ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లాయిపల్లి, జగత్ పల్లి పెద్దగూడెం, జూలూరు, కప్రాయి పల్లి, పెద్ద రావులపల్లి గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను చైర్మన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు పక్షపాతిగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఆయన అన్నారు. తెలంగాణ చరిత్రలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని ఆయన తెలిపారు. రైతులు పండించిన ధాన్యాన్ని త్వరగా కొనుగోలు చేపట్టి డబ్బులు వెంటనే అందించే విధంగా ప్రభుత్వం ఇప్పటికీ అన్ని ఏర్పాట్లు చేసిందని ఆయన అన్నారు. రైతులుధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఇన్స్పెక్టర్ వెంకటరెడ్డి, భువనగిరి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రేణిగుంట్ల లాలయ్య యాదవ్, కుక్క దానయ్య, జూలు పిఏసిఎస్ సీఈఓ రిబ్బాస నరసింహ, మాజీ సర్పంచులు అందెలహరీష్ యాదవ్, నోముల ఎల్లారెడ్డి, మన్నే పద్మా రెడ్డి, రేణుక నర్సింగ్ రావు, నాయకులు కాసుల అంజయ్య, పడాల సతీష్ చారి, కందాడి యాదిరెడ్డి, దాసరి నరసింహ,గొడస నాగభూషణ్ గౌడ్, మక్తాల గోవర్ధన్,ఆంజనేయులు, మల్లేష్, పెరమాండ్ల దానయ్య, ఆకుల అంజయ్య , పెరమాండ్ల దానయ్య, దేగల కృష్ణయ్య, ఏనుగు దర్శన్ రెడ్డి, మోటె బాలకృష్ణ, తదితరులు ఉన్నారు.

## జూనియర్ న్యాయవాది బలవన్మరణం

**అనంతపురం–నవభూమి:** అనంతపురం కోర్టులో జూనియర్ న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్న రుక్సానా (27) గురువారం బలనవ్మరణానికి పాల్పడింది.రెండో పట్టణ ఎస్సై రుషేంద్రబాబు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు..శ్రీసత్యసాయి జిల్లా బుక్కపట్నం మండలం సిద్దరాంపురం గ్రామానికి చెందిన లాలూసాబ్, దిల్షద్‌లకు ముగ్గురు కుమార్తెలు. పెద్దమ్మాయి రుక్సానా ఎంకామ్ ఎల్ఎల్బీ పూర్తి చేసి జిల్లా కోర్టులో ఓ సీనియర్ లాయర్ వద్ద ప్రాక్టీస్ చేస్తోంది. రెండేళ్లుగా తన చెల్లెళ్ల రేష్మా, కౌసర్‌లతో కలిసి స్థానికకోర్టు రోడ్డులో ఓ ఇంట్లో నివాసం ఉంటున్నారు. రోజులాగే చెల్లెళ్లు కళాశాలలకు వెళ్లారు. మధ్యాహ్నం సోదరి కళాశాల నుంచి వచ్చింది. తలుపులు తెరిచి చూడగా గదిలో రుక్సానా ఉరికి వేలాడుతూ కనిపించింది. భయపడిన అమ్మాయి పోలీసులు, కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చింది. స్థానికులు, టూటౌన్ పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని ఆసుపత్రికి తరలించే లోపే మృతి చెందింది. ఎస్సై రుషేంద్రబాబు ఘటనపై స్థానికులు, పక్కింటి వారిని ప్రశ్నించారు. క్లూస్ టీం ఘటనాస్థలిలో ఆధారాలు సేకరించారు. జాగిలంతో పరిసరాలను పరిశీలించారు. తండ్రి లాలుసాబ్ టూటౌన్‌లో ఫిర్యాదు చేశారు. 'తమ కుమార్తె చదువు పూర్తయినప్పటి నుంచి పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతుండేదని, ప్రభుత్వ ఉద్యోగం రాలేదనే అసంతృప్తి ఉండేదని, తమతో తరచూ బాధను వ్యక్తం చేసేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు తరలించారు.

### జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు

## అన్ని అనుమతులను మంజూరు చేయాలి

◆ సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశం

**నెల్లూరు,అక్టోబర్ 24,(నవభూమి)::**నెల్లూరు జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు అన్ని అనుమతులను నిబంధనల మేరకు సకాలంలో మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు.గురువారం ఉదయం కలెక్టరేట్‌లోని శంకరన్‌హాలులో జిల్లా పరిశ్రమలు ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు వచ్చిన దరఖాస్తుల పురోగతి, పిఎంఈజిపి రుణాల మంజూరు,క్లస్టర్ డెవలప్‌మెంటు ప్రోగ్రాం మొదలైన అంశాలను జిల్లా పరిశ్రమలశాఖ జిఎం ప్రసాద్ వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఏర్పాటవుతున్న పరిశ్రమలకు సంబంధించి అన్ని అనుమతులను ఆయాశాఖల అధికారులు సత్వరమే మంజూరు చేయాలన్నారు.పరిశ్రమల నిర్వాహకులు కూడా ప్రభుత్వ నిబంధనల మేరకు పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన అన్ని పత్రాలు సమర్పించి అనుమతుల కోసం దరఖాస్తులు చేయాలన్నారు.పరిశ్రమల ఏర్పాటుకు భూసేకరణ ప్రక్రియను వేగవతంగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఏయేశాఖల పరిధిలో ఎన్ని దరఖాస్తులు ఎంతకాలం నుంచి పెండిరగ్‌లో వున్నాయో పూర్తి వివరాలను అందించాలని అధికారులను ఆదేశించారు.గోల్డ్,ప్రింటింగ్, రెడిమేడ్ క్లస్టర్ డెవలప్ ప్రోగ్రాంపై దృష్టి సారించాలన్నారు.చిన్న,మధ్యతరగతి పరిశ్రమలను ప్రోత్సహించేందుకు పిఎంఈజిపి రుణాలను విరివిగా మంజూరు చేయాలని సూచించారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కార్తీక్,ఎపిఐఐసి జడ్ఎం శేఖర్‌రెడ్డి,జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్‌రెడ్డి,ఎల్‌డిఎం శ్రీకాంత్ ప్రదీప్,ఇరిగేషన్ ఎస్ఈ దేశ్‌నాయక్,డిటిసి చందర్, ఎపిఎంఐపిడి శ్రీనివాసులు,ఆర్డీవో అనూష, పలువురు వ్యాపారులు పాల్గొన్నారు.



# 25 నుంచి 21వ వరకు అఖిలభారత పశుగణన ప్రారంభం: కలెక్టర్ మహేష్. కుమార్



**అమలాపురం. అక్టోబర్24.( నవ భూమి ప్రతినిధి.)** ఈనెల 25 నుండి 21వ అఖిలభారత పశుగణన దేశవ్యాప్తంగా మొదలవు బోతోందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ గురువారం . ఒక ప్రకటనలో తెలిపారు. . బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని 426 రెవెన్యూ గ్రామాలలో ఇదివరకే గుర్తించిన 285 మంది ఎన్యుమరేటర్లు ఈ సర్వే చేపట్టనున్నారన్నారు. వీరికి పశుగణన మొబైల్ అప్లికేషన్ వినియోగించడంపై గత ఆగస్టు నెలలో నాలుగు రోజులపాటు సెన్సస్ మొబైల్ యాప్ వాడకం, ప్రతి ఇంటికి తిరిగి డేటా సేకరించడం, డేటాను పొందుపరచడం, సూపర్వైజర్లు సర్వేను ఎలా పర్యవేక్షించాలి అనే అంశాలపై అమలాపురంలో శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందన్నారు. ఎంతో ప్రాముఖ్యత కలిగిన ఈ పశుగణన ను ఎన్యుమరేటర్లు ప్రతి గడపకు వెళ్లి ఏ ఒక్క పశువును వదలకుండా లెక్క పెట్టవలసిందిగా ఆదేశించామన్నారు. ఈ డేటా ఆధారంగానే వివిధ నూతన పథకాలను పశుసంవర్ధక శాఖ రూపకల్పన చేస్తుందని. ప్రతి గ్రామంలో ఆవులు, గేదలు, గొర్రెలు,మేకలు, పందులు, కోళ్లతో పాటు వీధి కుక్కలు ,ఆంబోతులను కూడా లెక్కించనున్నారని కలెక్టర్ తెలిపారు. 2019 వ సంవత్సరంలో జరిగిన 20వ పశు గణన ప్రకారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 75460 ఆవులు, 153542 గేదెలు,25111 గొర్రెలు, 23518 మేకలు, 6268 పందులు, 57 లక్షల కోళ్లు ఉన్నాయని తెలిపారు. భారతదేశంలో 1912లో మొదలైన ఈ పశుగణన ప్రతి ఐదు సంవత్సరాలకు నిర్వహిస్తారన్నారు. పశు జనన మరణాలు మానవుల కంటే త్వరగా జరగడం , వ్యాపార నిమిత్తం పశువులను వివిధ ప్రదేశాలకు తరలించుట కారణంగా పశువుల గణాంకాలు త్వరగా మారిపోయే పరిస్థితి ఉన్న నేపథ్యంలో జనగణన మాదిరి పది సంవత్సరాలకు కాకుండా ప్రతి ఐదు సంవత్సరాలకు ఈ సర్వే నిర్వహిస్తారని కలెక్టర్ పేర్కొన్నారు.

# యూట్యూబ్ న్యూస్ ఛానెల్స్ ఆఫ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ కార్యవర్గ సమావేశం

**విజయవాడ, అక్టోబర్ 24 ( నవభూమి )** యూట్యూబ్ న్యూస్ ఛానెల్స్ ఆఫ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు గుండా రెడ్డి మల్లికార్జున రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో పలు అంశాలపై తీర్మానాలు ఏపీ యూట్యూబ్ న్యూస్ ఛానెల్స్ ఆఫ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యవర్గం తీసుకోవడం జరిగింది. జిల్లాల వారీగా జిల్లా అధ్యక్షులు ఏర్పాటు వారి ఆద్వర్యంలో నూతన సభ్యత్వాలు నమోదు, యూట్యూబ్ న్యూస్ ఛానెల్స్ యాజమాన్యాల ఆధ్వర్యంలో మండల, నియోజకవర్గ ,జిల్లా స్థాయిలో కమిటీల ఏర్పాటుకు నిర్ణయం తీసుకోవడం జరిగింది...ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో యూట్యూబ్ న్యూస్ ఛానెల్స్ రిపోర్టర్స్ ఎదుర్కొంటున్న సమస్యలపై పరిష్కార మార్గాలు, యూట్యూబ్ న్యూస్ ఛానెల్స్ కి ప్రభుత్వము యొక్క గుర్తింపు కోసం పనిచేస్తాం అని నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. సభ్యత్వాలు పొందిన సభ్యులకు ఇన్స్యూరెన్స్ సౌకర్యం తో పాటు లిసహజ మరణం కి ఆర్థిక సాయంలి అందజేయడం జరుగుతుంది అని రాష్ట్ర కమిటీ నిర్ణయం తీసుకోవడం జరిగింది..అదేవిధంగా జాతీయ స్థాయిలో యూట్యూబ్ న్యూస్ ఛానెల్స్ అసోసియేషన్ నీ అన్ని రాష్ట్రాల్లో ఏర్పాటు చేయాలని నిర్ణయించారు..ఇంకా పలు అంశాలపై తీర్మానాలు చేయడం జరిగింది. ఈ విజయవాడలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏపీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మధు సుధను రావు , ఏపీ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ కొండిశెట్టి.సురేష్ కుమార్ , ఏపీ రాష్ట్ర కోశాధికారి బయ్యపూనేని.వెంకటేశ్వర్లు , ఎగ్జిక్యూటివ్ నెంబర్స్ మామిడల.శ్రీనివాస్ రావు , బెజవాడ. ఎలియాజెర్ , పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.




# ముప్పలనేని శేషగిరిరావు 91వ జయంతి



**బాపట్ల-నవభూమి :** బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ మాజీ అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు ముప్పలనేని శేషగిరిరావు 91వ జయంతి సందర్భంగా బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముప్పలనేని శ్రీనివాస్ రావు, ముప్పలనేని సుమంత్ బిజెపి జిల్లా అధ్యక్షులు యార్లగడ్డ లక్ష్మీనారాయణ ,పట్టణ టిడిపి అధ్యక్షులు గొలపల శ్రీనివాస్ రావు ,మనం విజేత , నరాలశెట్టి ప్రకాష్ గారు,పమిడి భాస్కర రావు ,దాసరి యోహాను ,అల్లం గోపి ,జిట్టా శ్రీను ,బూర్లె రామ సుబ్బారావు,బొట్టు కృష్ణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం ఇద్దరు మృతి: సీఐ కృష్ణయ్య వెల్లడి



**అద్దంకి, అక్టోబర్ 24 (నవభూమి)** అద్దంకి మండలం శాంతినగర్ సమీపంలో గురువారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ముందు వెళుతున్న ద్విచక్ర వాహనాన్ని వెనకనుంచి బొలోరో వాహనం ఢీకొనటంతో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై ఉన్న ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. మృతులు కొప్పెరపాడు, కొమ్మినేని వారి పాలెం లకు చెందిన షేక్ కాసిం సైదా, మీరావలి లుగా గుర్తించారు. సమాచారం అందుకున్న సీఐ కృష్ణయ్య సంఘటన స్థలాన్ని చేరుకొని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. బొలెరో వాహనం ను అద్దంకి పోలీస్ స్టేషన్ కు తరలించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనతో వారి కుటుంబాలలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# తూనికలలో మోసం చేస్తే కఠిన చర్యలు: ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు

**మేదరమెట్ల, అక్టోబర్ 24 (నవభూమి)** మేదరమెట్ల లోని పలు దుకాణాలలో గురువారం తూనికలు కొలతల ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు తనిఖీలు నిర్వహించారు. బియ్యం బ్యాగుల బరువు, ఎలక్ట్రికల్ కాటా మిషన్లను ఆయన పరిశీలించారు.

అనంతరం ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ మేదరమెట్లలో ముద్ర లేని ఐదు కాటాలను గుర్తించామని అన్నారు. వారిపై చట్టపరంగా కేసు నమోదు చేసినట్టు ఆయన చెప్పారు.

ఎక్కడైనా అక్రమాలు జరిగితే ప్రజలు తన దృష్టికి తీసుకురావాలని ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు సూచించారు. ఈ కార్యక్రమంలో తూనికలు కొలతల శాఖ అధికారులు పాల్గొన్నారు.



## అమరావతి సచివాలయంలో మంత్రి

# గుమ్మడి సంధ్యారాణికి వినతి పత్రం

- ఇన్చార్జి మంత్రి చొరవతో మరొకసారి పిలుపు మేరకు విలీన గోడు విన్నవింపు
- ప్రత్యేక దృష్టి తో పరిష్కార దిశగా మొదటి మెట్టు
- అరకు పార్లమెంట్ కార్యదర్శి ముచ్చా శ్రీనివాస్

**ఎటపాక నవభూమి న్యూస్ :** రాష్ట్ర మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి గుమ్మడి సంధ్యా రాణికి ఎటపాక మండలానికి చెందిన అరకు పార్లమెంట్ కార్యదర్శి ముచ్చా శ్రీను వాస్ విలీన మండలాల సమస్యలపై మంత్రి కి విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంత్రి ని గతంలో కలిసినప్పుడు విలీన మండలాల సమస్యలు పై దృష్టి పెడతామని మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం సచివాలయం నుండి మరల మంత్రి పిలుపు రావడం తో గురువారం అమరావతీ సచివాలయం లో గుమ్మడి సంధ్య రాణి కి కలిసి పలు సమస్యలు వివరించారు. మండలంలోని పాఠశాలల భవనాలు, విద్యార్థుల కష్టాలపై వివరించారు. గోదావరి వరదలు, బాధితుల కష్టాలు, పోలవరం పరిహారం చెల్లింపులో గందరగోళం వంటి అంశాలపై మంత్రి కి తెలిపారు. పోలవరం నిర్వాసితుల సమస్యలను విన్నవించారు. ప్రస్తుతం నెలకొన్న సమస్యలు విద్యా,వైద్యం సమస్య పరిష్కరించాలని తెలియజేశారు. ఎటపాక పంచాయితీ లోని రాజుపేట గ్రామంలో కరెంటు సమస్యను పరిష్కరించాలని,ఎటపాక నుండి తురుబాక వరకు రోడ్డు పాడై గుంతలు, గుంతలు గా ఏర్పడి ఉందని, దానినీ వెంటనే మరమత్తులు చేపట్టాలన్నారు. వ్యవసాయ సాగు నీరు కోసం ఇరిగేషన్ ఏర్పాటు చేయాలని, త్రాగునీటి కోసం గోదావరి నీటిని శుభ్రపరిచి సరపర చేయాలని , గిరిజనుల కోసం వ్యవసాయ బోర్లు, మోటార్లు మంజూరు చేయాలనీ, ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగులను భర్తీ చేయాలని, విలీన మండలాల్లోని గ్రామాలలో ఉన్నటువంటి అంతర్గత రహదారులను నిర్మించాలని అమరావతి సచివాలయంలో మంత్రి గుమ్మడి సంధ్యారాణి కి విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గోడేటి రవికుమార్, సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు, రైతు నాయకులూ ముచ్చా రామ్ ప్రసాద్, గిరిజన విభాగం కార్యదర్శి ఉయికే ముత్తయ్య, ఎస్సి సేల్ కార్యదర్శి పసుపులేటి రాంబాబు, తెలుగు యువత అలవాలా ముకేష్ పాల్గొన్నారు.





## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కార్యక్రమంలో పాల్గొనాలి



**అమలాపురం. అక్టోబర్ 24.(నవభూమి ప్రతినిధి)** పట్టబద్రుల ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కార్యక్రమంలో పాల్గొనాలని పి గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల శాసన మండలి సభ్యునిగా పేరా బత్తుల రాజశేఖర్ లు పిలుపు ఇచ్చారు.. పి గన్నవరంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల శాసనమండలి సభ్యునిగా పేరా బత్తుల రాజశేఖర్ ను ఎన్డీఏ కూటమి ప్రకటించటంతో చాలా సంతోషం అన్నారు. నియోజకవర్గంలో భారీగా ఓటర్లను చేర్చాలని ఎన్డీఏ కూటము నకు పిలుపు ఇచ్చారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎన్డీఏ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## రెవిన్యూ గ్రామ సభలను వాయిదా వేయాలి.. సిపిఎం



**మైలవరం– నవభూమి:** ముందస్తుగా ఎటువంటి సమాచారం ఇవ్వకుండా నిర్వహిస్తున్న రెవెన్యూ గ్రామ సభలను వాయిదా వేయాలని సిపిఎం మైలవరం మండల కార్యదర్శి సిహెచ్ సుధాకర్ బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఇటీవల వచ్చిన వరదల ఉధృతికి మండలంలోని పలు గ్రామాల్లో నష్టపోయిన రైతులకు ఎన్యుమరేషన్ రాకపోవటానికి అధికారులు నిర్లక్ష్యమే కారణమని దీంతో గ్రామ సభల్లో అధికారులను నిలదీస్తారని ఉద్దేశంతో చడి చప్పుడుకాకుండా నిర్వహించటం ఏమిటని ప్రశ్నించారు. మూడు రోజుల ముందుగా ఆయా గ్రామాల్లో గ్రామ సభ నిర్వహిస్తున్నామని ప్రచారం చేయాల్సి ఉన్న, ప్రజా సమస్యల పరిష్కారానికి గ్రామ సభలు దోహదపడాలి కానీ రెవెన్యూ అధికారులు రాత్రి పూట ఫోన్ చేసి పొద్దున్నే గ్రామసభలు ఉన్నాయని చెప్పటం విడ్డూరంగా ఉందన్నారు. మైలవరం రెవెన్యూ అధికారులు తీరు ఒంటెద్దు పోకడల ఉందని విమర్శించారు. నేటి వరకు ఒక పేపర్ ప్రకటన కూడా ఇవ్వకపోవడం సోషనీయమని, ఎటువంటి సమాచారం లేకుండా నిర్వహిస్తున్న గ్రామ సభలను వాయిదా వేయాలని కోరారు.

## రెడ్డి కార్పొరేషన్ చైర్మన్‌ను నియమించాలి

### రాష్ట్ర అధ్యక్షులు గంగులకుంట నరేష్ కుమార్ రెడ్డి



**మైలవరం–నవభూమి:** ఆంధ్రప్రదేశ్ రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ ను వెంటనే నియమించాలని ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంగుల కుంట నరేష్ కుమార్ రెడ్డి, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు బిక్క నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి గజ్జల వెంకటరెడ్డిలు బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 70 లక్షల పైగా ఉన్న రెడ్డి సామాజిక వర్గంలో 80 శాతం మంది లేదా మధ్య తరగతి వారేనని అన్నారు. రెడ్డి రైతులకు సబ్సిడీలో ట్రాక్టర్లు, వ్యవసాయ యంత్రాలు, పరికరాలు ఇవ్వాలని, స్వయం ఉపాధి సహకార రంగాలలో చేయూతనివ్వాలని, రెడ్లకు రక్షణ నిధిని ఏర్పాటు చేయాలని, ప్రమాదవశాత్తు రెడ్డి రైతు మరణిస్తే 10 లక్షలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని, విదేశీ విద్యకు వెళ్లే పేద మధ్యతరగతి రెడ్డి పిల్లలకు 20 లక్షలు ఇవ్వాలని, రెడ్లకు కూడా రెడ్డి వసతి గృహాలు ఏర్పాటు చేయాలని, చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునే వాళ్ళకి సబ్సిడీ మీద లోన్ ఇప్పించాలని డిమాండ్ చేశారు. ప్రకటన తెలిపిన వారిలో కార్యదర్శులుపి తిరుపతిరెడ్డి, ఏ సుబ్బారెడ్డి, జి మహేందర్ రెడ్డి, డి రాజశేఖర్ రెడ్డి, సాంకేతిక కార్యదర్శి ఎస్ సూర్యనారాయణ రెడ్డిలు ఉన్నారు.

## పార్కుల అభివృద్ధికి ప్రత్యేక

# ప్రణాళికలు సిద్ధం చేయండి

### కమిషనర్ సూర్యతేజ

**నెల్లూరు,అక్టోబర్ 24,(నవభూమి)::**నెల్లూరు నగరపాలక సంస్థకు చెందిన ఖాళీ స్థలాల్లో పార్కులను అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని కమిషనర్ సూర్యతేజ అధికారులను ఆదేశించారు.పారిశుద్ధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 27వ డివిజన్ రిత్విక్ ఎన్ క్లేవ్ ప్రాంతంలోని పార్కును కమిషనర్ గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్థానిక పార్కుకు సమీపంలో ఉన్న నగర పాలక సంస్థ ఖాళీ స్థలాలను గుర్తించి,వాటిని అభివృద్ధి చేసి ప్రజలకు ఉపయోగపడేలా అందుబాటులో తేవాలని సూచించారు.అనంతరం గాంధీ నగర్ పార్కు,పినాకినీ అవెన్యూ పార్కు,వేప దొరువు, బాలాజీ నగర్ పార్కులను కమిషనర్ సందర్శించారు.అన్ని పార్కులను అభివృద్ధి చేసి, అవసరమైన వాటిలో ప్రహరీ గోడలు, గేట్ల నిర్మాణాలు చేసి వాచ్ మెన్ లను నియమించాలని కమిషనర్ సూచించారు.పార్కులలో చిన్నపిల్లలకు ఆహ్లాదాన్ని అందించే మొక్కలు,పచ్చదనం, విద్యుత్ వెలుగులు,ఫౌంటైన్లు,అన్ని క్రీడా వసతులతో పాటు,వ్యాయామ సామగ్రిని కూడా ఏర్పాటు చేయాలని కమిషనర్ సూచించారు.గాంధీనగర్ ప్రాంతంలో పారిశుద్ధ్య నిర్వహణ పనుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గుర్తించిన కమిషనర్ సంబంధిత సూపర్ వైజరు,ఇన్స్పెక్టర్, కార్యదర్శి లకు నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు.ముత్తుకూరు రోడ్డు కూడలి పై ఓవర్ కింద పచ్చదనాన్ని పెంచి ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు.మినీ బైపాస్ లోని నుడా పార్కులో అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి,ఏపుగా పెరిగిన పిచ్చి





మొక్కలను వెంటనే తొలగించాలని కమిషనర్ ఆదేశించారు.పార్కును ఆక్రమించుకుని కట్టిన శాశ్వత తాత్కాలిక నిర్మాణాలను తొలగించి ప్రజలకు అందుబాటులో తేవాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఎస్.ఈ రామ్ మోహన్ రావు,టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు, శానిటేషన్ విభాగం అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రి గొట్టిపాటి చొరవతో.. విద్యుత్ కలెక్షన్ల కోసం

# 3 కోట్ల 9 లక్షలు మంజూరు

**అమరావతి,అద్దంకి, అక్టోబర్ 24 (నవభూమి)** రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ చొరవతో వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల కోసం 3కోట్ల 09లక్షలు మంజూరు..అద్దంకి, చీరాల,బాపట్ల నియోజకవర్గాలలో వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల కోసం రూ.3,09,41,606లు మంజూరు చేసిన విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్.ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 11 స్కీములు మంజూరు కావటం జరిగిందని.అద్దంకి నియోజకవర్గంలో 4 స్కీములు,బాపట్లలో 5 స్కీములు,చీరాల 1స్కీము, విజయవాడ 1 స్కీమ్. ఆయా నియోజకవర్గంలోని రైతులకు వ్యవసాయ కనెక్షన్ల కోసం 56 ట్రాన్స్ ఫార్మర్స్ మంజూరు చేయడం జరిగిందన్నారు.దీని వలన రైతులకు లబ్ధి చేకూరనున్నట్లు ఆయన తెలిపారు, అలాగే రాష్ట్రంలో విద్యుత్ సరఫరా డిమాండ్లపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని, దేశంలో విద్యుత్ సంస్కరణలను మొదటిగా ప్రారంభించింది చంద్రబాబేనని అన్నారు.దేశంలోనే అత్యుత్తమంగా ఏపీ విద్యుత్ శాఖను తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం విద్యుత్ శాఖను అస్తవ్యస్తంగా మార్చిందని అన్నారు.కరెంట్ కోతలు లేని ఆంధ్రప్రదేశ్ దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని.. ప్రజల అవసరాలకు అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తిని పెంచడం పై దృష్టి సారించామని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు.

